
REGD. No. H 18
విడిప్రతి 0-25 పై.
3-11-67 శుక్రవారం

చలికాలానికి
ఉలన్ స్వెట్టర్లు,
మఫ్లర్లు
వచ్చియున్నవి
సిటీడ్రెస్ హౌస్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ :: 444.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 43

ఆఫీసుకు ఆలస్యం లేకుండా
పోవాలంటే
కోల్‌గేట్‌సైకిళ్లు
రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్: 666



మద్రాసులోని కృత్రిమ మానవావయాల వుత్పత్తి కేంద్రంలో; ఆధునిక అవయవాల తయారీ విషయంలో నాలుగుమాసాల శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. దేశదేశాలనుండి వచ్చినవిద్యార్థులు ఇక్కడ శిక్షణపొందుతున్నారు. టోమ్‌మన్రోన్ అనే అమెరికా నిపుణుడు, తయారైన ఒక అవయవాన్నిగూర్చి సిలోన్-హాంకాంగ్‌కు చెందిన ఇరువురు విద్యార్థులతో చర్చిస్తున్నారు. ఈ శిక్షణకేంద్రం అమెరికా సహాయంతో నిర్వహింపబడుతున్నది.

# మంత్రివర్గంలో చక్కెర-బెల్లం రాజకీయాలు!

## బ్రహ్మానందరెడ్డి స్థానంలో తిమ్మారెడ్డి

చక్కెర, బెల్లం రెండూ తీపివస్తువులే అయినా ఇద్దరు ముఖ్యమైన మంత్రుల మధ్య వివాదాన్ని రేకెత్తించాయి. బెల్లం రవాణాపైనను పొరుగురాష్ట్రాలకు ఎగుమతిపైనను నిర్బంధం విధించి, బెల్లం ఉత్పత్తిని క్షీణింపజేయకపోతే రాష్ట్రంలోని చక్కెరఫ్యాక్టరీలన్నింటిని మూసివేయవలసి వుంటుందని రెవెన్యూ, నష్టయి శాఖలమంత్రి పి. వి. రాజుగారు వాదిస్తున్నారు.

మనరాష్ట్రంలో ప్రతిచక్కెర ఫ్యాక్టరీకి చెరకు వుత్పత్తిచేసే భూములను కేటాయించి "జోన్ల" ను ఏర్పాటుచేశారు. ఈ భూములకుచెందిన రైతులు తమ కాంట్రాక్టుప్రకారం ఆయా ఫ్యాక్టరీలకు చెరకు నష్టయి చేయకపోతే, అదివరకు టన్నుకు రూ 5 లు చొప్పున జుల్మానా చెల్లించవలసివుండేది. ఇప్పుడా జుల్మానాను రూ. 50 కి హెచ్చించారు. ఇంతే కాక ఆంధ్రలో తయారవుతున్న బెల్లంలో అధికభాగం మహారాష్ట్ర కలకత్తా మార్కెట్లులోకి పోతున్నది. అక్కడి వర్తకులు కోరిన ధరను చెల్లిస్తున్నారు. దీనికి కారణం, దొంగసారాయి చేసేవారు బెల్లాన్ని ఏ ధరకు లభిస్తే ఆ ధరకు ఖరీదుచేస్తూ వుండడమేనని తెలుస్తున్నది. ఇందుమూలంగా రాష్ట్రంలోని చక్కెరఫ్యాక్టరీలకు సీజనారంభమైనప్పటికీ, అంతవరకు చెరకు లభ్యంకాకుండాపోతున్నది. ఈపరిస్థితిసరిదిద్దాలని చక్కెరఫ్యాక్టరీలు గగ్గోలు పెడుతున్నాయి.

మా హైదరాబాదు
విలేఖరి

కాని వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు చెరకు ఉత్పత్తిదార్ల ప్రయోజనాల పరిరక్షణకై పూనుకున్నారు. ఏమైనాసరే బెల్లం ఉత్పత్తిపైన కాని, రవాణాపై కాని, ఆంక్షలు కాదుకదా మరేనిర్బంధం పెట్టకూడదని పట్టుబట్టారు. తణుకు వద్ద జరిగిన రాష్ట్ర కిసాన్ సమ్మేళన సభల్లో ఇలాంటి నిర్బంధాలను విధించాలని ప్రభుత్వ మేలాంటి నిర్ణయం తీసుకోలేదు; తీసుకున్నట్లయితే మా పదవులకు రాజీనామా లైనా పెడ్తాంకాని వాటికంగీకరించమని తిమ్మారెడ్డిగారు-రుద్రరాజు రామలింగరాజుగారు గంభీరోపన్యాసాలు చేశారట. "ఆట" అనవలసివస్తున్న దెందుకంటే, 'అలా అన్నారా' అని నేనిక్కడ అడిగితే 'అంతదాకా పోయినట్టు లేదే' అన్నారు తిమ్మారెడ్డిగారు.

తిమ్మారెడ్డిగారి అభిప్రాయంలో, బెల్లం ధరలు అడుగంటినప్పుడు ప్రభుత్వంకాని, మరెవరుకాని పట్టించుకోలేదు కనుక ఇప్పుడు ధరలు పరకొట్టేటందుకు పూనుకోవడంతగదు. కనీసం బెల్లానికి 'సపోర్టు'

—కొరవ 4 వ పేజీలో





విధానాల్లో ఉత్తర దక్షిణ ధృవాలు!

### పవిత్ర తెలుగు నదీ జలాల్లో

# ఏ. సి. అస్థినిమజ్జనం



ఏ. సి. అస్థికలు 29 తేది కృష్ణానదిలో, 30 తేది గోదావరిలో కలుపబడినాయి. ఏ. సి. అంత్యక్రియలే లక్షలాది జనాన్ని ఆకర్షించాయనుకుంటే, ఈ అస్థినిమజ్జన కార్యక్రమంకూడా ఎంతో ఆడంబరంగా జరిగింది. ఇది చూచినప్పుడు ఎంతమంది ఆంధ్రనాయకులకు, ప్రజానాయకులనుకునేవారికి, ఇంతటి ప్రజాదరణ లభించింది అనిపిస్తుంది. ఏ. సి. కంటే సేవ చేసినవారు, ప్రజలతో ఇంకా సన్నిహితంగా మెలగినవారు, దేశవ్యాప్త నాయకులుగా గుర్తింపబడినవారు, మంత్రులుగా వుండినవారు, మహామంత్రులైనవారు ఆంధ్రదేశంలో ఎంతోమంది వుండినారు. కాని వారందరికీ మరణానంతరం ప్రజలు ఇంతగా బ్రహ్మరథం పట్టలేదేమి? వారిలో లేని గొప్పతనం ఏ. సి. లో ప్రత్యేకంగా ఏముండినది? ఒక మండల నాయకుడు, అమాటకువస్తే ఒక మునిసిపల్ నాయకుడు, మహాంధ్రనాయకుడుగా ప్రజలలో ఇంతటి మమకారం కల్గించుకొనిపోవడం, ఇటీవలిరోజుల్లో మనం చూడలేదేమో!

ఏ. సి. అస్థికలు భద్రపరుపబడిన రెండు కలశాలు, అలంకరింపబడిన జీపులో ఆసీనంగావింపబడి, 28 తేది మధ్యాహ్నం రాజపాళెంలోని వారి స్వగృహం నుండి బయలుదేరాయి. ఆ జీపువెంట వారి కుమారులు ముగ్గురు, కుటుంబసభ్యులు, సన్నిహితమిత్రులు కల 25 కార్లు వెంబడించాయి. గంభీరంగా సాగిన ఆవుత్సవం నేత్రానందాన్ని కల్గించింది; కొందరి నేత్రాలకు నీరు నింపింది.

ఆ వుత్సవం సాగిన దారిపొడవునా-కోవూరు, కావలి, ఉలవపాడు, సింగ

—కొరవ 4వ పేజీలో

## జబల్‌పూర్ జడివాన!

*అక్టోబరు 28,29 తేదులలో జబల్‌పూర్‌లో జరిగిన ఏ. ఐ. సి. సి. జడివాన వెలిసింది! షరా మామూలేఅన్నట్లు— బ్యాంకుల జాతీయకరణ, సంస్థానాధీశుల భరణాలరద్దు వగైరాసమస్యలపై రెప్టు-రైటు వాగ్యుద్ధాలు జరిగాయి; కడకు మొరార్జీగారి మంత్రంతో లెఫ్టులు చల్లబడిపోయారు! కేంద్రంలోవుండే విద్యాశాఖ వుపమంత్రి శ్రీ ఆజాద్ మొరార్జీని విధిలించివేశారట. విధానాల విషయంలోకూడా మంత్రివర్గంలో ఎంత అఖండరస్థితో చూడండి! మతకలహాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని, 1970-71 కి ఆహారస్వయం సమృద్ధిని సాధించాలనే రెండు తీర్మానాలతో కొండంతరాగంతీసిన ఏ. ఐ. సి. సి. తుమ్మెదలా పాటపాడింది!*

## చౌకతోపు అమ్మకం

మా తాలూకు గూడూరుకు 6-వ మైలులో సైదాపురం ఏటివొడ్డున, రాపూరురోడ్డుప్రక్కన, ఉత్తరపు వైపునవున్న షుమారు 26 ఎకరముల విస్తీర్ణంలోగల చౌకతోపు, 7 సంవత్సరములకు పైబడినచెట్లు, విక్రయమునకు సిద్ధముగ వున్నది. నవంబరు 15 తేది మధ్యాహ్నం 2 గంటలకు గూడూరులోని మా కంపెనీవద్ద సీల్డు టెండర్లు తీసికొనబడును. ధరావత్తు రూ. 1000/- లు కట్టవలెను. టెండరు మొత్తము తక్కువని తోచిన పక్షములో నిరాకరించుటకు మాకు పూర్తిహక్కు వున్నది.

వివరములకు:-

నెలబల్లి సుందరరామరెడ్డి.
ఎల్. ఎస్. రెడ్డి & కంపెనీ,
గూడూరు
ఫోన్ :: 45.

మనకిప్పుడు కావలసిందేమిటి?

# ఆ పది పాయింట్లూ కాదు-దేశాన్ని ఊబిలోనుంచి పైకితీయగల పాయింట్లు; శ్రద్ధ వహించగల నాయకులు!

మనకిప్పుడు కావలసిందేమిటి? రెండవసారి డీవాల్యుయేషన్ రాకుండా తప్పించుకోవలెను; ఎగుమతులను వృద్ధి చేసుకోవలెను; మన పారిశ్రామిక రంగంలో స్వదేశీభావనను అధికంగా అవలంబించవలెను; వ్యవసాయరంగంలో నూత్న పద్ధతులద్వారా ఉత్పత్తి అధికం కావలెను; ఇందువలన ధరలు అదుపులోకి రావలెను; recession అనగా ఆర్థికంగా వెనుకకు నెట్టుడు కలిగిన పరిస్థితి అంతరించి Inflation ఉల్బణం పోవలెను.

ఈ వంక్తులు పాఠకులకందేలోపల కాంగ్రెస్ సంస్థలోని హేమాహేమీలంతా కలసి పెద్దవాగ్యుద్ధం జరిపిన పది పాయింట్ల కార్యక్రమానికీ, పై అవసరాలకూ ఏమి సంబంధం?- అని తెలియక అడుగుతాము.

ఆ పాయింట్లన్నీ చక్కనివేకావచ్చును, వివాదగ్రస్తం కావచ్చును, మరేమైనా కావచ్చును కాని అత్యవసరంగా ప్రస్తుతం మనం చర్చించవలసినవా?

మన ప్రధానమంత్రి యిటీవల చేసిన లోకసందారం ఎంత అవసరమో ఈ పది పాయింట్లూ అంతే అవసరం!

, , ,

వారం వారం

ఈ విధంగా అసంగతంగా ప్రవర్తించే ఈ పాలకులకు దేశంలో ప్రత్యామ్నాయం వున్నదా?

పరీక్షలు వ్రాసుకునే విద్యార్థులను వనిగట్టుకునివెళ్ళి పెద్దయెత్తున కాదే ర(శ?) ష్కకటులుండే ప్రభుత్వం అట్టి ప్రత్యామ్నాయం కాగలదా? తనలోని ముస్లిం లీగ్, రైట్ కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలు కలిసి తనపై కుట్రపన్నుతున్నవని భయపడి బిగ్గరగా కేకలువేసే ప్రభుత్వం అట్టి ప్రత్యామ్నాయం కాగలదా?

లేక, ముఖ్యమంత్రి ప్రకటనలను అవహాస్యం గావించేటట్లు ఇతర ప్రకటనలు గావించే మంత్రులుగల ప్రభుత్వం, లాంటి ఆర్డర్ కరువై పోయినట్లు చేసిన ప్రభుత్వం అట్టి ప్రత్యామ్నాయం కాగలదా?

లేక, చెప్పినమాటలు చెల్లించలేక తికమకలపాలయ్యే కాగస్వాములు గల ప్రభుత్వం అట్టి ప్రత్యామ్నాయం కాగలదా?

అధికారం చేతిక్కిన మర్నాడే పోలీసెంటు పాలనకు ఆస్కారం కలిగించిన ప్రభుత్వం అట్టి ప్రత్యామ్నాయం కాగలదా?

మరిక మనకు దారి?

, , ,

ఆంధ్రప్రదేశానికి రెండువైపులా సరిహద్దులదానుకొనివుండే ప్రభుత్వాలు ఎన్నదగినవి. దోషములున్నవి-స్వల్పంగా. కాని పరిపాలన చేస్తున్నవి.

అట్టే మన ప్రథమ రాష్ట్రపతి రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వంకూడా పరిపాలిస్తున్నది. ఒక పెద్దమద్య, సాంఘిక కంహోలమూలాన, ఏర్పడినసంగతిమేము గుర్తించకపోలేదు. మరొక ప్రభుత్వమైతే మరింత ఘోరం జరిగివుండేది.

మరి రెండు ప్రాంతాలలోనూ ప్రత్యా

—తరువాయి 8 వ పేజీలో

# కావలసింది ఐరాసలో సభ్యత్వంకాదు-సభ్యతాప్రపంచంలో స్థానం!

లోకవృత్తం

అమెరికాలో వియత్నాం విధానాన్ని ఎదిరిస్తూ ప్రదర్శనలు జరిగిన సంగతి పాఠకులెరుగుదురు. ఇప్పుడు కొందరు గొప్ప క్రికెట్కులుకూడా వారికి తోడైనారు.

రష్యాలో ఇజ్రాయిల్‌పట్ల ఆ ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని ఆక్షేపిస్తూ ప్రదర్శన జరిగినరోజున ప్రజాస్వామికులందరికీ మహదానందమవుతుంది.

టిబెట్‌పై జరిపే ఘోరకృత్యాలను, ఇండియాపై జరిపిన దండయాత్రను తీవ్రంగా నిరసించేశక్తులు చైనాలో బయలుదేరినపుడు సభ్య ప్రపంచంలో ఆ సీమకు నిజమైనస్థానం లభిస్తుంది.

ప్రపంచసంస్థలో స్థానం సంపాదించడం కష్టంగాదు. ఎదటివారిని అణచిపెట్టే శక్తిగలవారు ప్రభువులైతేనరి, ఆ దేశానికి ఐక్యరాజ్యసమితిలో ఒకస్థానం లభిస్తుంది.

కాని సభ్య ప్రపంచంలోస్థానం కావలెనంటే, ప్రభువుల నెదిరించి ప్రజలలో కొందరికి నమ్మకంగావుండే విశేషాలను ప్రకటించే స్వేచ్ఛను పౌరులు పొందివుండవలెను.

విచిత్రమేమంటే ప్రజాస్వామికంలో అనగా పార్లమెంటరీ ప్రజాస్వామికంలో నమ్మకంలేని కమ్యూనిస్టులకు, ఫాసిస్టులకు ఆ ప్రజాస్వామికంలో వున్నంత స్వేచ్ఛ కమ్యూనిజంలో గానీ, ఫాసిజంలో గానీ వుండదు.

ఏ ముఠా కమ్యూనిస్టు రాజ్యంలో పాలిస్తుందో, సర్వాధికారం దాని వశమై వుంటుంది. ఎంతటి శుద్ధమైన కమ్యూనిస్టు ఎంత న్యాయమైన కారణాన ఆ ముఠా పద్ధతిని ఆక్షేపించినా ఎవరూవినరు. ఆక్షేపించినవారిని అణచివేస్తే అడిగే దిక్కుండదు. అణచేవారిని అంతా అందలమెక్కిస్తారు. ఆక్షేపించే తూయల్లే అనుకూలించే నైతికస్థాయి మృగ్యం. ఫాసిస్టు పాలనా అంతే. కొందరు సోషలిస్టులు, సోషలిస్టేతరులు ఆ నమూనానుబట్టి నడుస్తున్నారు. ఇది అభివృద్ధినిరోధకం.

ఏ రాజ్యంలోనైనా సరే, ఆ రాజ్యాంగానికి గల పరిమితిలోనే కావలసినంత స్వేచ్ఛకు, ఆక్షేపణ ప్రకటనకు, నిశితమైన విమర్శకు తావున్నది.

ఇంక కొలది రోజులలో ఒక మహా విప్లవ వార్షికోత్సవం జరుగనున్నది. ఆ సందర్భంలో ఆ విప్లవఫలితంగా ఏర్పడిన

—తరువాయి 7 వ పేజీలో

గ్రామ్సు : భారత్. * టెలిఫోన్ :. 44

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

:: రెడ్డీస్ కాఫీపొడి

:: భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

— విక్రేతలు —

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి.

## జనవాణి

# మాండలిక పదసేకరణ-అకాడమీ కృషి

### తెనుగు తీరు

అచ్చటమైన తెనుగు మొదటినుంచీ, పల్లెలకు అంటిపెట్టుకొని యున్నదని, అందులో యెక్కువగా నెల్లూరు, రాయలసీమ, తెలంగాణములలో ప్రాకివున్నదని అందరూ ఒప్పుకొన్నమాట. గ్రామాలలో లౌకికులైన నియోగుల కవిత్వమే తెనుగుతనంతో ఉట్టిపడుతున్నదనేది నేటికి కాదనదగిన మాటకాదు. మొదటసారిగా యీ తెనుగుకు తగిలిన తెగులు-సంస్కృతీకరణము. ఆవల ఉరుదు, ఇప్పుడు ఇంగ్లీషు దాని రూపుమాపిన వచ్చులు. పల్లెటూరువాడు - లేవు మావు అంటే, పట్నమానం అయిన ఉదయం సాయంత్రమంటాడు; నాడు అనేది పోయి రోజు అయినది. తూర్పు పడమర అనే తెనుగు నోరు, ఉత్తర దక్షిణాలకు తెనుగుమాటనే గమనం తప్పించివేసికొన్నది.

ఎదిగే ప్రతిభాషకు సోకేగుణమే ఇది! ఇది మంచిదికాదనడం యథామతం. భాషాభివృద్ధినిగూర్చేవారందరికీ నెనరు చూపవలసినదే. కాని, యీ రోకులో మనకున్న సొంతవాటిని మరచుట యెంత అనిష్టమో, కొత్తవాటిని వద్దని మెండొడ్డడం గూడ అంతటి పనికిమాలినతనం.

వీటిలో చాలవరకు మరపుకురావడం వల్లనే, నెల్లూరు గమిడి దాటగానే, తిక్కన కాలంతం తంటికనవాత్రై, నిఘంటువుకు ఎక్కుదాచుచున్నది. ప్రతి పాతకవి-అప్పటి వారివలెనే - తనచుట్టూ వాడుకలోవున్న మాటనే వాడినాడని గిడుగువారి వాదం గదా!

### అకాడమి ప్రయత్నం

ఈ దేశిపదాలు, చాలవరకు ఇంకను పల్లెలలో తిరుగాడుచు కొన్ని, నక్కి కొన్ని వున్నవని అందరికీ తెలిసినదే! ఇప్పటి పెద్దకారువాళ్ళుపోతే, ఇవి అంతటితో మాసిపోతవని నాలోటివారి వెరుకు. ఇవి కనుమరుగైపోతే, యీ మాటలున్న పుస్తకాలు ముమ్ముందు చనికిరాకుండా పోతవిగదా! ఈ ముప్పును అసించేవారెవుండరని, తడవుకోకుండా చెప్పవచ్చును. తెనుగువారు యిది కోరినా, ప్రపంచ వాఙ్మయాలు సహించవు. అందుకని, నేను యీ అదారేండ్లుగా అకాడమీవారిని యీ విషయంలో ఊదరపెట్టుచునేవచ్చినా. దివరకు, యీనాటికి పెద్దలు, యీమాటలోని బిగువును బరువును లోతును పరపును గుర్తించి, ఒక పెద్దయెత్తున యీ పనికి కొడిగట్టి సాగించుచున్నారు. ఈమాటల గుంపు ముమ్ముందు ఒక సమగ్రమైన నిఘంటువుకు ఆస్తిభారం కావాలని అకాడమీ తలంపు.

—తరువాయి 7 వ పేజీలో

ENTOMA

రైతులకు శుభవార్త

ఎంటోమా బ్రాండు

తెగుళ్ళ మందులు

మా డీలర్లవద్ద అమ్మకానికి సిద్ధంగావున్నవి

ఎండ్రిన్ 20% – పైరోమాల్ – మలాథియాన్ 50% –
బి. హెచ్. సి. 5%, 10%, 50% – సల్ఫర్‌డస్ట్
వగైరాలన్నీ దొరకును.

— నెల్లూరులో మా ప్రధాన డీలర్లు —

రైతుడిపో : బారకాసు – నెల్లూరు.

అరిగెల సుబ్బరామయ్య - స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు.

Insecticides & Allied Chemicals
(N. R. N. Ayyar & Co.,) MADRAS-45.

Entoma Insecticides & Agro-Chemicals (Kerala)
PALGHAT-2.

